

సూర్య దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 23 అక్టోబరు 2025 పేజీలు 8


వాస్తవపరిస్థితులకు అనుగుణంగానే...

# భూముల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలి

- నవంబర్ 1 నుండి 30 వరకు గ్రామాల వారీగా భూ సమస్యల పరిష్కారం
- మంత్రి జూపల్లి కృష్ణారావు




**నాగర్‌కర్నూల్ 'సూర్యన్యూస్:** జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై రైతుల నుంచి శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను నవంబర్ 1 నుండి తహసిల్దార్లు గ్రామాల్లో సందర్శించి నవంబర్ 30 నాటికి పూర్తిచేయాలని, రెవిన్యూ భూ సమస్యల సమస్యల పరిష్కారానికి తాహసిల్దార్లు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో సందర్శించి రెవెన్యూ అంశాలను పరిష్కరించాలని, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యు లు కసిరెడ్డి నారాయణరెడ్డి, లతో కలిసి భూ భారతి రైతు సదస్సుల్లో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు ఇనామ్ భూముల పరిష్కారం, రెవిన్యూ అంశాలపై ఆర్డీవోలు తాహసిల్దార్లులతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూ భారతి సమస్యల పరిష్కారం కోసం మండలాల వారీగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలపై మండలాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకే భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయకుంటే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు నమ్మకం పెంచేలా రెవెన్యూ అధికారులు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రతి సమస్యను పరిష్కారాలకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులు ఆదేశించారు. వాస్తవాలకు భిన్నంగా ఏ అధికారి ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు సమస్యల పరిష్కారానికి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చి 6 మాసాలు

మిగతా 2లో

# ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ

- రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం
- రూ. 316.45 కోట్లు మంజూరు
- సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 10వేల కోట్ల రూపాయలతో 6,000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఇందు లో భాగంగా గద్వాల నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ .316.45 కోట్ల నిధులు మంజూరనట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని హామ్ ద్వారా ఆర్అండిబిరోడ్లు. ఎరిగెర- అయిజ- అలంపూర్ రోడ్(బల్గెర, మిట్టదొడ్డి, తుమ్మలపల్లి) రూ.9.61 కోట్లు గద్వాల్ - రంగాపూర్ రోడ్డు గద్వాల, జమ్మిచేడు, పూడూరు %ఇ% రోడ్, వీరాపురం, పుటాన్ పల్లి, అనంతపురం ఎర్రవల్లి) రూ.39.84 కోట్లు గద్వాల రాయచూర్ రహదారి రూ.74.29 కోట్లు గద్వాల అయిజ రోడ్డు(గద్వాల, పరుమాల, కుర్వపల్లి, పెద్దపల్లి,

మిగతా 2లో



# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఉద్దాల ఉత్సవం నాడు విద్యుత్ అంతరాయం కలిగించవద్దు
- ఎక్సైజ్ శాఖ డ్రగ్స్ గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి
- బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు స్వామి దర్శనం లభించేలా చూడాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఈనెల 22 నుంచి నవంబర్ 7 వర కు జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు దర్శనం లభించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామ సమీపంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో వివిధ శాఖల అధికా రులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షించారు. సమావేశంలో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్,అర్%డ%బి, ఇంజినీరింగ్ శాఖలు,మిషన్ భగీరథ, పంచాయతీ, విద్యుత్, పశుసంవర్ధక రెవెన్యూ శాఖ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ,అగ్నిమాపక శాఖ అధికారులతో ఆయా శాఖలు చేపట్టిన పనులపై సమీక్షించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్ లు,త్రాగు నీరు,పారిశుధ్యం నిర్వ హణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య లేకుండా చూడాలని అన్నారు.ఆర్%డ%బి శాఖ దేవాలయం వద్ద బారికేడి%శ%గ్,రోడ్ల ప్యాచ్ వర్క్ ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు

మిగతా 2లో

# గతంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇయ్యలే

- రెండేళ్ల కాలంలోనే 33కోట్లతో 3294 కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ఐదేళ్లలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయించే బాధ్యత నాదే
- కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో తహసిల్దార్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో భాగంగా మక్తల్ మండలానికి చెందిన 234 మంది కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...నియోజకవర్గ వ్యాప్తంగా రెండేళ్లలో 3294 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని... దాదాపు 33 కోట్ల రూపాయలు... లబ్ధిదారులకు అందించామని అన్నారు.తాము ఓట్లేసిన ఓటు వల్ల ఏం లాభం జరిగిందో ప్రజలకు తెలియాలని.. ప్రజలు ఓట్లు వేస్తే వారు ఆశీర్వదిస్తేనే ఎమ్మెల్యే అయ్యాను కానీ ఐఏఎస్ ల లాగా తాను పుస్తకాలేవి చదవలేదు అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాకముందు దాదాపు 14 మంది ముఖ్యమంత్రులు పనిచేశారని, వారు కేవలం 60వేల కోట్ల అప్పులు మాత్రమే చేస్తే... తెలంగాణ వచ్చిన తర్వాత గత పది ఏళ్లలో అప్పులు ఏడున్నర లక్షల కోట్లకు పెరిగాయని, ప్రతి ఒక్కరి పైన కనీసం రెండు లక్షల వరకు అప్పు ఉంది అన్న సంగతిని గుర్తు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామని, దీనిపైన కూడా



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
23 అక్టోబరు 2025

## ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి)

బూడిదపాడు, అమరవాయి, మల్దకల్) రూ.24.32 కోట్లు బల్గెర మాచర్ల రోడ్డు రూ.1.5కోట్లు గట్టు మాచర్ల రోడ్డు (20/2 నుండి 25/3) రూ.12.80 కోట్లు మొత్తం రూ.162.45 కోట్లు మంజూరయ్యాయి అని తెలిపారు. అదే విధంగా హ్యామ్? (హైబ్రిడ్? యాన్యుటీ మోడల్?) ద్వారా గద్వాల్ నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.154కోట్ల నిధులు మంజూరైనట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు. హ్యామ్(పంచాయతీరాజ్) నిధులు కేటాయించిన రోడ్ల వివరాలు:రూ.154కోట్లు పీడబ్ల్యూడి రోడ్ నుండి పార్చర్ల పీడబ్ల్యూడి రోడ్ నుండి కొత్తపాలెం మార్లబీడు పీడబ్ల్యూడి రోడ్ నుండి కోతుల గిద్ద, ఫీజేపీ రోడ్ నుండి బీంపురం పీడబ్ల్యూడి రోడ్ నుండి బస్వాపూర్ వయా అనంతపూర్ నందిన్నె నుండి మాచర్ల వాయిల్ కుంట తండా నుండి మల్లాపూరం తండా మల్దకల్ జడ్పీ రోడ్ నుండి ఆరగిద్ద గొర్లఖాన్ దొడ్డి నుండి ఆరగిద్ద రంగాపూర్ నుండి బస్వాపూర్ పీడబ్ల్యూడి రోడ్ నుండి పాతపాలెం పీడబ్ల్యూడి రోడ్ నుండి ముసల్ దొడ్డి వయా కొండాపురం పీడబ్ల్యూడి రోడ్ నుండి పూజారి తండా వయా గువ్వలదిన్నె పీడబ్ల్యూడి రోడ్ నుండి రంగాపుర్ వయా మైలగడ్డ మల్దకల్ నుండి విఠాలపూర్ వయా ఎల్కూర్ బిజ్వారం నుండి మద్దెలబండ వయా ఉలిగేపల్లి, నేతువానిపల్లి ఉల్లిగేపల్లి నుండి దాసరపల్లి గ్రామీణ రోడ్డు పునరుద్ధరణకు రూ.154 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జమ్ములమ్మ ఆలయ కమిటి చైర్మన్ వెంకట్రాములు, మాజీ జడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు బీరెల్లి రాధాకృష్ణారెడ్డి, శేఖర్, నాగులుయాదవ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో వృద్ధిలోకి రావాలి : ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి తో వృద్ధిలోకి రావాలి అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట మండలం కోటకొండలో శ్రీ మిత్ర ఇండస్ట్రీస్ 4-టన్‌రైస్‌మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం ఉపాధికి ప్రభుత్వం చేయుత నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, స్థానిక నాయకులు ప్రభంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లకు శిక్షణ నిర్వహణ



**మదనాపురం సూర్య:** మదనపూర్ రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు మరియు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో నాణ్యత ప్రమాణాలు తేమ శాతం విశ్లేషణ విధానం, రిజిస్టర్ల నిర్వహణ, మరియు వరికొనుగోలు కేంద్రాల్లో ఉండవలసిన సౌకర్యాల పరిరక్షణ వంటి అంశాలపై సవివరంగా సూచనలు ఇవ్వబడినాయి. వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి ఆర్‌డీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రసాద్ రావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రసాంత్, వైస్‌చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల రెవెన్యూ అధికారి శ్రీ జె.కె. మోహన్, మండల వ్యవసాయ అధికారి గాయత్రీ, ఏఈఓలు రాజని, అనిత, సింధుజా, గ్రామ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి, పంచాయతీ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఐకేపీ ఏపీఎం తిరుపతి రెడ్డి, పాక్స్ సీఈఓ బాలరాజు, మరియు వారి కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష



**వెల్దండ సూర్య న్యూస్.** పోలీసు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్. ముందు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా. జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల గ్రామానికి చెందిన. ఒక వ్యక్తి. మద్యం సేవించి వాహనం నడుపుతుండగా. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో. మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో బుధవారం కల్వకుర్తి కోర్టులో హాజరు పరచడంతో ఆ వ్యక్తికి కల్వకుర్తి జడ్జి. జాడ కావ్య. రెండు రోజుల సాధారణ జైలు. శిక్ష. 600 రూపాయల జరిమానా విధించారని. స్థానిక ఎస్సై కురుమూర్తి తెలిపారు

## గతంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇయ్యలే

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాలు లేనిపోని అవహేళన చేస్తున్నారని అన్నారు. గతంలో వరేస్తే ఉరి అన్నారని, తాము వరి పండించాలని సూచించి, దీంతోపాటు మద్దతు ధరను సైతం పెంచడంతోపాటు.. 500 రూపాయల బోనస్ సైతం ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ షాపులలో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వ హాస్టల్లో సైతం విద్యార్థులకు సన్న బియ్యంతో కూడిన భోజనాన్ని అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇతర సదుపాయాల శాతం పెంచిన సంగతి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ల పేరు చెప్పి.. మక్తల్ నియోజవర్గంలో ఎక్కడా ఒక్క డబుల్ బెడ్ రూమ్ సైతం కట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, దాదాపు 170 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల చొప్పున... మొత్తం 3600 ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరో మూడు వేల ఇందిరమ్మ ఇండ్లను సైతం నియోజవర్గానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రుణమాఫీ కింద దాదాపు 360 కోట్ల రూపాయలను నియోజకవర్గంలో కేవలం ఒక్క సంతకం తో... ఒకేసారి రుణ మాఫీ చేశామని అన్నారు. రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. మండల పరిధిలోని కాచ్వార్ గ్రామం నుండి ఎడివెల్లికి 3.8 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు 2.4 కోట్ల రూపాయల వ్యయంతో బీటీరోడ్డుమరమ్మత్తుల పనులను ప్రారంభించారు. ఐదేళ్ల పదవీకాలంలో బీటీ రోడ్డు లేని గ్రామం అంటూ ఉండదని, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయించే పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.వైద్యరంగంలో భాగంగా 42 కోట్ల రూపాయలతో 150 పడకల ఆసుపత్రిని మక్తల్ పట్టణ శివారులో నిర్మిస్తున్నామని, కేవలం 8నెలల కాలంలో నియోజవర్గ ప్రజలకు ఆసుపత్రి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మరో 15 రోజుల్లో మక్తల్ లో కోర్టును ప్రారంభించుకుంటున్నామని, ఇకపై కోర్టు కేసుల కోసం నారాయణపేటకు పోవాల్సిన పని లేదని తెలిపారు. ఫైర్ స్టేషన్ సైతం ప్రారంభించుకున్నామని, దీంతోపాటు మక్తల్, ఆత్మకూరు లో రెండు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ మక్తల్ ను అభివృద్ధి పథంలో నడిపించడం లో భాగంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాజకీయంలో కింది స్థాయి నుంచి వచ్చానని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇచ్చిన ఆశీర్వాదంతోనే ప్రజలు ఓట్లు వేసి తనను గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని తాను వమ్ము చేయబోనని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు వంద శాతం చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు. రాజ్యాంగంలో ఎవరైనా పోటీ చేయవచ్చని, రాబోయే రోజుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో సర్పంచు, జడ్పిటిసి, చట్టసభల్లో సైతం పోటీ చేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, ఆర్డీవో రామచందర్, డీటీ పుష్పలత, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,గడ్డంపల్లి హన్మంతు, మార్కెట్ డైరెక్టర్లు పారేవుల విష్ణు, ఫయాజ్, రంజిత్ రెడ్డి, మహేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎక్సైజ్ శాఖ డ్రగ్స్,గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నాన్ వెజ్ దుకాణాల వద్ద ప్లాస్టిక్ కవర్లు, డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి జంతు వ్యర్థాలు వేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలని ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయం త్రాగు నీరు,టాయిలెట్ లు,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన చోటికి దారి చూపుతూ భక్తులకు తెలిసేలా సైనేజి బోర్డులు ఏర్పాటు చేయాలని దేవస్థాన ఈ.ఓ.ను ఆదేశించారు.లైటింగ్ ఏర్పాట్లు కూడా చేయాలని ఆదేశించారు .ముఖ్యంగా ఉద్దాలం రోజున పెద్ద సంఖ్యలో లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు.9 లక్షల 9 వేల రూపాయల వ్యయం తో గ్రామాల నుండి దేవాలయం కు వెళ్లే 11 లింక్ రోడ్లు పంచాయతీ రాజ్ శాఖ రెండు రోజుల్లోపూర్తి చేయాలని ఆదేశించారు. కోనేరు లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్ర పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ 24%ఇ%7 మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్.డి.ఓ,డి.ఎస్.పిలు బ్రహ్మోత్సవాలు పర్యవేక్షణ చేయాలని సూచించారు.అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని సూచించారు దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదలతిరుపతిగా పేరు గాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యత నిస్తూ స్వామి దర్శనం లభించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆర్.టి.సి.అధికారులు దేవస్థానానికి ముఖ్యంగా వారాంతం శని,ఆదివారం రోజుల్లో బస్సులు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆర్. టి సి. బస్సులు ఆగే ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఘాట్ రోడ్డు పనులు వచ్చే బ్రహ్మోత్సవాల వరకు పూర్తి చేస్తామని తెలిపారు.జాతర లో దొంగ తనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం రోజున విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లా అధికారులు దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఎక్సైజ్ అధికారుకు డ్రగ్స్ కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ద్వారే అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, ,దేవాలయ కమిటీ చైర్మన్, గోవర్ధన్ రెడ్డి,దేవాలయ కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్ రెడ్డి,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పాలకమండలి సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## భూముల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కావస్తున్నా ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఆశించిన స్థాయిలో రైతులకు పరిష్కారం అందలేదని, సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూలు జిల్లాలో ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నవంబర్ 1వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు తహసిల్దార్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామాల్లోని దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం గా గ్రామాల్లో డప్పు చాటింపు, టాం టాం వేయించాలని, గ్రామంలోని మైకుల ద్వారా ముందస్తు సమాచారం అందజేయాలని ,భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్ ఆధారంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటుచేసి ఏ గ్రామానికి ఎప్పుడు వస్తున్నాం అనే విషయాన్ని ప్రతి దరఖాస్తుదారునికి తెలియపరచి సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయిలోనే పూర్తి చేయాలని ఆ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని గ్రామాల్లో సందర్శించాలని మంత్రి ఆదేశించారు. వాస్తవాలకు భిన్నంగా రెవెన్యూ అధికారులు పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సందర్భంగా హెచ్చరించారు. పేద ప్రజల న్యాయబద్ధమైన పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుండి ఏ గ్రామంలో తాహసిల్దార్లు సందర్శిస్తారు అనే వివరాలను జిల్లాలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారాన్ని చేరవేయాలని మంత్రి సూచించారు. గ్రామస్థాయిలో రైతులతో నిర్వహించే సమావేశానికి స్థానిక పోలీసులు హాజరయ్యేలా చూడాలని, అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీకి మంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుండి గ్రామాల్లో సందర్శించి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 వ తేదీ నాటికి 50% దరఖాస్తులను పరిష్కరించాలని, నవంబర్ 30 నాటికి రెవెన్యూ సదస్సులో నిర్వహించిన అన్ని దరఖాస్తులను పెండింగ్లో లేకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అటవీ భూములు, దేవాదాయ భూముల పరిష్కారం కోసం రెవెన్యూ, నీటిపారుదల ,అటవీ శాఖల అధికారులతో మంత్రి కులంకషంగా చర్చించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ భూ భారతి సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో లేకుండా శాశ్వత పరిష్కారం చూపి, పేద ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా రెవెన్యూ అధికారులు నిలవాలని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలతో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయి లోని కొంతమంది గ్రామ పెద్దలను భాగ్యస్వామ్యం చేసి ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. న్యాయపరంగా ఉన్న రైతులకు అండగా నిలవాలని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ రెవెన్యూ సమస్యలను, కోట్ర గ్రామంలో 4 లైన్ల రహదారి భూసేకరణ సమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి ఆయా శాఖల అధికారులను సమస్యల పరిష్కారానికి పూర్తిగా తిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సూచనల మేరకు జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రెవిన్యూ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సూచనల ప్రకారం నవంబర్ 30వ తేదీ నాటికి దరఖాస్తులన్నీ శాశ్వత పరిష్కారానికి తాహసిల్దార్లు, ఆర్డీవోలు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామాలను తాహసిల్దార్లు సందర్శించి సమస్యల పరిష్కారానికి నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తనుకూడా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, రెవిన్యూ అంశాల పురోగతి సాధించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా రెవెన్యూ అధికారులు గ్రామస్థాయి రెవెన్యూ అధికారులను భాగ్యస్వామ్యం చేసి దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం ఆర్డీవో లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎన్నికైనా సుమాశ్రీకి సన్మానం చేసిన నాయకులు



**వనపర్తి టౌన్‌సూర్య :** ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీగా ఎన్నికైన సుమశ్రీ కి ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల కమిటీ పక్షాన సన్మానం చేశారు. వడ్డేమాన్ గోవింద్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో జన్మించి గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపిక కావడం యావత్తు సమాజానికి ఆదర్శం అని పూల మొక్క తో శుభాకాంక్షలు తెలపడం జరిగింది. భవిష్యత్తు లో ఉన్నత అవకాశాలు పొందాలని ప్రభుత్వ ఉద్యోగి ప్రజల పట్ల సేవాభావం తో ఉండాలన్నారు. సుమశ్రీ విజయం ఎంతోమంది విద్యార్థులకు యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమం లో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త గొర్ల అంజి చీమనగుంట పల్లి మాజీ ఉప సర్పంచ్ పానుగంటి బాలరాజు ఎమ్మార్పిఎస్ నాయకులు తరుణ్ మాదిగ అంజి మాదిగ సురేష్ మాదిగ మహేష్ మాదిగ రాజానగరం రాజేష్ మాదిగ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం దొడ్డు రకం ధాన్యం నాణ్యత ప్రమాణల పైన అవగాహన



**గోపాలపేట సూర్య:** వరి కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం నాణ్యత ప్రమాణల పైన బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు వరి కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు సన్న రకాలను గుర్తించే మైక్రో దయల్ మీటర్ పైన వ్యవసాయ విస్తరణ అధికారులకు ఐకెపి పి ఎస్ సి ఎస్ లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి వ్యవసాయ అధికారి కరుణశ్రీ సింగిల్ విండో సీఈవో రామ్మోహన్ పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : సిఆర్‌పి ఈశ్వర్

### చెంచు విద్యార్థిని పవిత్రను కేజీబీవీలో చేర్పించిన సిఆర్పి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** విద్యను వదిలి డ్రాప్‌ఔట్ అయిన విద్యార్థినికి తిరిగి విద్యావకాశం కల్పించిన ఉదాత్తమైన చర్య జరిగింది. దేవినేనిపల్లి గ్రామానికి చెందిన చెంచు తెగకు చెందిన విద్యార్థిని ఉడుతనూరు పవిత్రను బుధవారం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సిఆర్పి ఈశ్వర్ ప్రత్యేక చొరవతో పెద్దకొత్తపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 6వ తరగతిలో చేర్పించారు. స్థానిక విద్యాశాఖ అధికారులు, టీచర్లు, సిఆర్పి ఈశ్వర్ ప్రత్యేక చొరవతో పవిత్ర కుటుంబాన్ని సందర్శించి, ఆమెను తిరిగి పాఠశాలలో చేర్పించారు. దీంతో పవిత్ర తల్లి సంతోషం వ్యక్తం చేశారు. సిర్పి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతి బాలిక విద్య పొందాలన్నదే మా లక్ష్యం. డ్రాప్‌ఔట్ అయిన పిల్లలను తిరిగి విద్యా పాఠశాలకు తీసుకురావడంలో అధికారులు పాఠశాలలకుకృషి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామస్థులు, సీఆర్పీ ఈశ్వర్‌ను, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** ఈనెల 24 25 తేదీల్లో మహబూబాబాద్ జిల్లాలో జరగనున్న తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను యూనియన్ రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం వెంకటేష్ గౌడ్, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ఇతర నాయకులతో కలిసి సిఐటియు జిల్లా కార్యాలయం ముందు బుధవారం ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కర్వి మండలంలో రెండు రోజులపాటు మహాసభలు జరగనున్నాయని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోబోతున్నామని నాయకులు తెలిపారు. సభలకు సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఉపాధ్యక్షులు ఎస్.వి.రమ వంగూరు రాములు హాజరుకానున్నారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో సిఐటియు నాయకులు ఖమర్ అలీ,చంద్రకాంత్, రాజ్కుమార్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## గుజరాత్ సీడ్ కాదు గోప్లాపూర్ సీడ్‌గా చరిత్రకెక్కాలి

- అతి త్వరలో మక్తల్ లో నాలుగు కోట్ల రూపాయలతో నూతన వ్యవసాయ శాఖ కార్యాలయం
- రైతులకు ఉచిత వేరుశనగ, ఆముదం విత్తనాలను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ సూర్య న్యూస్** రైతులు వ్యవసాయంలో వస్తున్న ఆధునిక పద్ధతులను తెలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, సబ్సిడీలను వినియోగించుకొని, వ్యవసాయంను మరింత లాభసాటిగా మార్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డైరీ క్రీడా యోజన మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. బుధవారం మక్తల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నూనె గింజల పంటల పథకంలో భాగంగా ఎంపికైన చిన్న గోప్లాపూర్ కు చెందిన 57 మంది రైతులకు 60 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 20 ఎకరాలకు ఆముదం విత్తనాలను రైతులకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గుజరాత్ నుంచి వేరుశనగ విత్తనాలను ప్రత్యేకంగా పంపిణీ చేస్తున్నారని... అయితే ప్రస్తుతం పంపిణీ చేసిన చిన్న గోప్లాపూర్ రైతులు... వేరుశనగ విత్తనాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి సీడ్ గా మార్చి... దేశవ్యాప్తంగా చిన్న గోప్లాపూర్ సీడ్ గా పంపిణీ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అందించామని, అనేక రకాల సబ్సిడీలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. వరి పంటకు సరైన మద్దతు ధరతో పాటు బోనస్ సైతం అందిస్తున్న సంగతి గుర్తు చేశారు. మక్తల్ లో నాలుగు కోట్ల రూపాయలతో విశాలమైన స్థలంలో వ్యవసాయ శాఖ కార్యాలయం కు అతి త్వరలో నూతన బిల్డింగ్ ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, ఆర్డీవో రాంచందర్, ఏడీఏ నగేష్, ఏవో మిథున్ చక్రవర్తి, మార్కెట్ డైరెక్టర్ లు పారేవుల విష్ణు, ఫయాజ్, రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ : బాల నరసింహ



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** వందేళ్లలోదేశ పేదలకు, బాధితులకు ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి శ్వేతా నగర్ కామ్రేడ్కటికనేని గోపాల్ రావు భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కే శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కామ్రేడ్ బాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ.. వందేళ్లలో సిపిఐ ఏమిచ్చిందని కొందరు విమర్శ చేస్తుంటారని, పేదలకు బాధితులకు ప్రశ్నించటం పోరాటం న్యాయం పొందటం నేర్పింది సిపిఐ మాత్రమే అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా కష్టజీవులకు అండగా సిపిఐ పోరాడి వారి కనుకూలంగా చట్టాలను తెచ్చిందన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న సిపిఐ వందేళ్ళ విజయోత్సవ సభ జరగనుందని అన్నారు. దేశ స్వాతంత్ర కోసం, తెలంగాణ విముక్తి కోసం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ప్రజా పోరాటాలతో పేదలకు భూములు, ఇండ్లు, ఇండ్లస్థలాలు, రుణమాఫీ ,ఉపాధి హామీ పథకం, వంటి వాటి ని ఎన్నో సాధించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు కనీస వేతనం వంటి చట్టాలు సాధించిందన్నారు. వందేళ్ళ విజయోత్సవ నేపథ్యంలో సాధించిన విజయాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించేందుకు గద్వాల జోడేఘాట్ బాసర నుంచి ప్రచార జాతాలు బయలుదేరి డిసెంబర్ 26న జరగనున్న విజయోత్సవ సభకుచేరుకుంటాయన్నారు. గద్వాల నుంచి బయలుదేరిన వనపర్తి జిల్లాలో 6 మండలాలు, నారాయణపేట3, మహబూబ్నగర్ 4, గద్వాల్ 2, నాగర్ కర్నూల్ 6 మండలాలలో పర్యటించి ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో సిపిఐ విస్తరణకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రజా పోరాటాల్లో సిపిఐ ప్రత్యేక పాత్రను ప్రజలు గుర్తించారన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు వివరించి ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు లక్షల మందితో వందేళ్ళ విజయోత్సవ సభ ఖమ్మంలో మూడు లక్షల మందితో విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఖమ్మం, కొత్తగూడెంలో నుంచే 80 వేల మంది పాల్గొంటారన్నారు. వనపర్తి జిల్లా నుంచి 300 మంది ఖమ్మం విజయోత్సవ సభలకు హాజరవుతారన్నారు. వందేళ్ళ ఉత్సవ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరై సందేశాలు ఇస్తారన్నారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఖమ్మం లో వందేళ్ళ సభ జరుగుతుందన్నారు. ప్రజల మధ్య మతం పేరుతో ఐక్యతను దెబ్బతీసే ఆర్ఎస్ఎస్ కూడా వందేళ్ల సభను జరుపుకోబోతోందన్నారు. విప్లవ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నక్సలైట్లు దశలవారీగా ప్రభుత్వానికి సరెండర్ అవుతూ ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేసే సిపిఐ వందేళ్ళ ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, రాబర్ట్, మోష, శ్రీహరి, రవీందర్, గోపాల్, గోపాలకృష్ణ, కుతుబ్ కుర్మయ్య, కృష్ణవేణి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్ట ర్ వినీత్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసు కుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ 202 3 లో 31, 2024 లో 34, 202 5 లో ఇప్పటిదాకా 13 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని తెలిపారు., వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, మిగతావి విచారణ దశలో ఉన్నాయనీ అన్నారు, మరి కొన్ని కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబం ధించి బాధితులకు నష్టపరి హారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగు తుందని సి సెక్షన్ అధికారిని రాణి దేవి జిల్లా కలెక్టర్ కి తెలి పారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్ట రిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. అలాగే ప్రతి నెలా జిల్లాలో పౌర హక్కుల దినం అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. గత జూన్, జూలై, ఆగస్టు నెలల్లో 30 వ తేదీన పౌర హక్కుల దినం అవగాహన సదస్సులను నిర్వహించినట్లు డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లా డుతూ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి తమ పోలీసు శాఖ పరంగా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమన్వయంతో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. మూడేళ్లలో మొత్తం 54 కేసు లకు సంబంధించిన నష్టపరి హారం డబ్బులు మంజూరు లేక అందించ లేకపోయామని సీ సెక్షన్ అధికారిని రాణి దేవి చెప్పారు. ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 25న నారాయణ పేట లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు 30 ఏళ్లు వయస్సు దాటిన మహి ళలు స్క్రీనింగ్ టెస్ట్ చేసుకో వాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిష్టా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్ కు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మండలంలోని పేర పళ్ళ మీది తండా, కింది తండాలకు సరఫరా అయ్యే నీళ్లు సరిపోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ డీపీఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ , జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ ఆంజనేయ స్వామి ఉత్సవాలు



**దామర గిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధి లోని గట్రెడ్డి పల్లి గ్రామంలో ఏటా దీపావళి తరువాత వచ్చే పాడ్యమి రోజున జరిగే ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు బుధవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు స్వామి వారిని పురా వీధుల గుండా మంగళ హారతులతో, బాజా బజాంత్రీలతో ,డప్పుల మోతలతో గ్రామస్థులంతా కలిసి ఊరేగింపు చేశారు.అనంతరం ఊరి చివరన ఉన్న భావి దగ్గర నుండి జల్ది బిందె ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి స్వామి ఎత్తుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ యువకుడు కె.సురేష్ కుమార్ కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఎంతో దేధీప్యమానంగా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ అన్నప్రసాదాలు అందజేశారు. అలాగే రాత్రి రెట్టపట్ల కార్యక్రమంతో స్వామి వారి ఉత్సవాలు ముగిశాయని గ్రామ పెద్దలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, లోకుర్తి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లింగమయ్య స్వామిని దర్శించుకున్న సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాన్ననూరు గ్రామంలోని లింగమయ్య స్వామి ని బుధవారం కార్తిక మాసం మొదటి రోజున పిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి.బి.ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ లింగమయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు .

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి



**అచ్చంపేట సూర్య న్యూస్:** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మరియు శ్రీశైలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కట్ట సుధాకర్ రెడ్డి బుధవారం అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమా మహేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కట్ట సుధాకర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు మంగ్య నాయక్ , బాలాజీ , రేనయ్య , నాగరాజ్ , రామ కృష్ణ రెడ్డి,ఆంజనేయులు, జానకి, నీల భాయ్, బిజెపి రూరల్ మండల అధ్యక్షురాలు కాత్రావత్ జ్యోతి,నియోజక మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు విచారణకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**అచ్చంపేట సూర్య న్యూస్.:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు నమోదు చేయడంతో కోర్టు కేసు విచారణలో భాగంగా బుధవారం అచ్చంపేట పట్టణంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది గంగాపురం రాజేందర్, సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిఏ షోయబ్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆంజనేయులు కోర్టులో విచారణకు హాజరయ్యారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ కాంగ్రె స్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల కోసం పని చేస్తున్నారని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. బుధవారం నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపి ణీ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా ఎమ్మెల్యే పాల్గొని 95 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నదని తెలిపారు. ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల సాకారం చేసేలా నియోజ కవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు ఇవ్వని విధంగా కొత్త రేషన్ కార్డులు తమ ప్రభుత్వంలో మంజూరు అయ్యాయని చెప్పారు. అభివృద్ధి అనేది నిరంతరం జరుగుతుందని ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అందజేస్తూ రైతన్నలను ఆదుకున్నామన్నారు. మక్తల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతం సశ్యామలం అవుతుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ మంజూరు చేసినందున ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గంలో 150 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టి అన్ని ప్రాంతాలలో పిడబ్ల్యూడి,ఆర్ అండ్ బి రోడ్లు వేస్తామని తెలిపారు. నారాయణపేట మున్సిపాలిటీకి 15 కోట్లు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, ముఖ్య నాయకులు, పట్టణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మెరిసిన పెద్దకార్పాముల జడ్.పి.హెచ్.ఎస్. విద్యార్థులు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** 69వ ఎస్.జి.ఎఫ్. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో భాగంగా నిర్వహించిన పోటీల్లో పెద్దకార్పాముల జడ్.పి.హెచ్.ఎస్. విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థులు క్రీడల పట్ల చూపిన ఉత్సాహం, క్రమశిక్షణ, కృషి ఫలితంగా రాష్ట్రస్థాయిలోనూ తమ ప్రతిభను నిరూపించారు.అండర్%-%14 బాలుర కబడ్డీ విభాగంలో 9వ తరగతి విద్యార్థి జి. శివశంకర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని పాఠశాలకు గౌరవం తెచ్చాడు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులో ఇటీవల నిర్వహించిన ఈ పోటీల్లో శివశంకర్ తన క్రీడా నైపుణ్యం, చురుకుదనం ద్వారా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.అండర్%-%17 చెస్ విభాగంలో 9వ తరగతి విద్యార్థి ఏ. చరణ్ జిల్లాస్థాయి చెస్ పోటీల్లో ఆరో స్థానం సాధించాడు. వ్యూహాత్మక ఆలోచన, మేధస్సుతో చరణ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరో గౌరవం తీసుకొచ్చాడు.ఈ విజయాల సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్. పెద్దకార్పాముల ప్రధానోపాధ్యాయుడు కాజా జియావుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కే. దయాకర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం ఇద్దరు విద్యార్థులను అభినందించారు. పాఠశాల హెచ్ఎం జియావుద్దీన్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుకు సాగడం సంతోషకరం. ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయి. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుని అభినందిస్తున్నానని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సహ విద్యార్థులు శివశంకర్, చరణ్‌లను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# చదువు మాత్రమే గౌరవాన్ని ఇస్తుంది : జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన లక్ష్మయ్య %ఠ% ఈశ్వరమ్మ ల కొడుకు మోహన్ కుమార్ నీట్ పరీక్ష లో 383 మార్కులతో 6000 స్టేట్ ర్యాంక్ తో జయశంకర్ భూపాలపల్లి లో ఎంబిబిఎస్ సీట్ విద్యార్థిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లెల చిన్నా రెడ్డి మాట్లాడుతూ యువత పట్టుదలతో కష్టపడి చదవడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు.మోహన్ కుమార్ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడ%శీ% చాల గర్వకారణమన్నారు.పేద కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి చదివి ఎంబిబిఎస్‌లో సీట్ సాధించినందుకు చాల సంతోషకరమని కొనియాడారు. తను ఒక మంచి డాక్టర్‌గా గుర్తింపు తెచ్చుకొని వనపర్తి నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా %చీూఖ×% అధ్యక్షుడు రోహిత్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇర్ఫాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, వాకిటి బాలరాజ్,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, రామ్ సింగ్ నాయక్, మన్యం యాదవ్, అబ్దుల్లా,నందిమల్ల రాము, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్మేట్ క్లబ్ సౌజన్యంతో పుస్తకాల పంపిణీ



**చిన్నచింతకుంట సూర్య న్యూస్** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట గ్రామంలో క్లాస్మేట్ క్లబ్ సౌజన్యంతో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకులి సంబంధించిన పుస్తకాల పంపిణీ మహబుబ్ నగర్ జిల్లా క్లాస్మేట్ క్లబ్ సమన్వయకర్త గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అయిన పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది వారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఉదార స్వభావంతో ఎంతో విలువైన స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తుందని ఈ పుస్తకాలను మీరు శ్రద్ధతో చదివి అర్థం చేసుకొని ఎన్.ఎం.ఎస్ పరీక్షలో విజయం సాధించి స్కాలర్షిప్ కు అర్హత సాధించాలని సూచించారు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట విద్యార్థి మాస్టర్ చైతన్య గో సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిమురళి కృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల రిసోర్స్ పర్సన్ విజయ సింహ మొదలగు వారు విద్యార్థిని అభినందించి రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## చాలెంజర్ కప్‌లో బ్రెయిన్ బెంచ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### - ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులు



**పాలమూరు సూర్య న్యూస్:** జడ్చర్ల పట్టణంలో ఈనెల 19వ తేదీన జరిగిన 22 వ నేషనల్ లెవల్ వీఐపీ చాలెంజర్ కప్‌లో జిల్లా కేంద్రంలోని బ్రెయిన్ బెంచ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ సయ్యద్ అశ్వాక్ తెలిపారు. ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ పొందినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో ఛైర్మెన్ ఇంతియాజ్ అహ్మద్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటేమార్షల్‌ఆర్ట్స్‌లో రా ణించాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ ఐమాక్స్లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** చిన్నచింతకుంట మండలం లోని గూడూరు గ్రామం మెయిన్ రోడ్ నుండి గ్రామంలోకి వెళ్లే రహదారిపై స్ట్రీట్ లైట్స్ ను బుధవారం దేవరకద్ర నియోజకవర్గం స్థానికఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం కురుమూర్తి స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు నంబి వెంకటయ్య తల్లి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి శ్రీ కురుమూర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఎస్ వెంకటేష్ మహమూద్ శేఖర్ కమలాకర్ ఖదీర్ అక్బర్ భరత్ కుమార్ రెడ్డి దామోదర్ శ్యాంసోన్ వన్నెలన్న రఫిక్ బతుకన్న తదితరులు పాల్గొన్నారు

## విద్యాభివృద్ధి కోసం పాటుపడాలి : మండల విద్యాధికారి అధికారి శివప్రసాద్



**ఉండవెల్లి సూర్య న్యూస్.** ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చండూరు ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థులతో విద్యా బోధనలను పరిశీలించారు. విద్యార్థులు అర్థమయ్యే విధంగా బోధనలు చెప్పి అభ్యసన ప్రక్రియ చేయించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజనము పరిశీలించి రుచికరమైన భోజనాలు ఉండాలని అందుకు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ ఉండాలని రోజుకో రుచికరమైన భోజనాలు వారానికి మూడుసార్లు గుడ్లు అందించి వాళ్ళని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**చిన్నచింతకుంట సూర్య న్యూస్** మండల పరిధిలో దమగ్నాపూర్ గ్రామంలో నీ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నివాస గృహ చాంబర్ లో గురువారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి జరుగుతుందని తహసిల్దార్ కె ఎల్లన్న తెలిపారు ఈ చెక్కుల కార్యక్రమానికి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు తప్పక హాజరై ఎమ్మెల్యే చే అందించే చెక్కులను తీసుకోవాలని తహసిల్దార్ కోరారు

## సకల దేవతల నిలయమే గోమాత...

### - పసుపుల గోశాల నిర్వాహకులు కోడంగల రఘుప్రసన్న భట్ సోదరులు





**మక్తల్ సూర్య న్యూస్** సకల దేవతలనులయమే గోమాత అని రఘు ప్రసన్న బట్ సోదరులన్నారు మండల పరిధిలోని పసుపుల గ్రామంలో అనాకులం గోకులం గోశాలలో శ్రీ సూక్త సహిత గోవర్ధన పూజ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ పశ్చిమాద్రి విరక్త మఠం పీఠాధిపతులు శ్రీ పంచమ సిద్ధలింగేశ్వర స్వాముల వారితో పాటు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం గోశాల నిర్వాహకులు శ్రీ కొడంగల రఘుప్రసన్న భట్ సోదరులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో తల్లిదండ్రుల తర్వాతఅత్యంత ప్రాశస్త్యం కలిగినదిగా గోమాతను పూజిస్తారని అన్నారు.గోపూజ చేస్తే సకలదేవతల పూజ చేసినంత ఫలితం లభిస్తుందని అన్నారు.ప్రతీ సంవత్సరం కార్తీక శుద్ధ పాడ్యమి రోజున గోశాలలో శ్రీ సూక్త హెూమ సహిత గోవర్ధన పూజ నిర్వహిస్తామని తెలిపారు. గోశాల నిర్వహణ తమ పూర్వ జన్మ సుకృతమని, వందకు పైగా ఆవులను ఈ గోశాలలో సంరక్షిస్తున్నామని అన్నారు. గో ఆధారిత వ్యవసాయం అనేది భారత జాతికి ఆయువు పట్టులాంటిదని అలాంటి అవును పరిరక్షించేందుకు ప్రతీ రైతు ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఆనాడు శ్రీ కృష్ణుడు కూడా తన బాల్యం మొత్తం గోవుల వద్దే గడిపాడని గోవులను రక్షించబడిన వాడిగా గోవర్ధనుడని ప్రఖ్యాతి గాంచాడని అన్నారు. హెూమం గోవర్ధన పూజ అనంతరం వచ్చిన అతిథులందరికీ అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, రాజుల ఆశి రెడ్డి, మహిపాల్ రెడ్డి, చిన్న హనుమంతు, మార్కెట్ డైరెక్టర్ తంగిడి నాగరాజు, డాక్టర్ శ్రీరామ్, అశోక్ గౌడ్, మారుతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 108,102 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ జి వెంకటేశ్వర్లు



**ఐజ సూర్య న్యూస్ :** ఐజ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఉన్న 108 102 అంబులెన్స్ ను తనిఖీ చేసిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ జి వెంకటేశ్వర్లుబుధవారం ఐజ 108 %డ%102 అంబులెన్స్ లోని రికార్డులు మరియు వైద్య పరికరాలు పరిశీలించడం జరిగింది. ఆక్సిజన్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్ మరియు మెడిసిన్స్ అట్రోఫీన్ ఆక్సిటోసిన్ మరియు ఎమర్జెన్సీ డ్రగ్స్ తనిఖీ చేసిన ఆయన ఐజ మండల ప్రజలందరికి అందుబాటులో ఉండేలా మరియు అవసరమైన ప్రజలకు ప్రథమ చికిత్స చేయాలని మరియు తక్షణమే స్పందించే తత్వం ఉండాలని ఉద్యోగులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ డి రత్నమయ్య మాట్లాడుతూ అంబులెన్సులు 24 గంటలు అందుబాటులో ఉంటవని తెలపడం జరిగింది. 108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి తక్షణమే స్పందించి క్షతగాత్రులను దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ కు చేరవేయబడుతుంది. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు పైలెట్ ఈదన్న, కెప్టెన్ భార్గవ్ మరియు హైమద్ పాల్గొనడం జరిగింది.

## ఐజలో ఉత్సాహంగా 69వ ఎస్జీఎఫ్ జిల్లాస్థాయి కోకో సెలక్షన్స్



**ఐజ సూర్యన్యూస్:** జిల్లాలోని కోకో క్రీడాకారులకు మరియు క్రీడాకారిణులకు గొప్ప వేదికగా ఐజ పట్టణం మారింది. బుధవారం ఐజ పట్టణంలోని ప్రతిష్టాత్మక బీజీఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో 69వ పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కోకో టోర్నమెంట్ సెలక్షన్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడా పాఠశాలల నుంచి అండర్-17 బాలురు మరియు బాలికల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించే జట్లను ఎంపిక చేసేందుకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియకు ముఖ్యఅతిథిగా ఐజ మండల తాసిల్దార్ ఎంఈఓ ఇతర వ్యాయామ ఉపాధ్యాయుల బృందం ఐజ మండలం పియిటీలూ హాజరయ్యి క్రీడాకారులను పర్యవేక్షించింది. క్రీడాకారుల యొక్క పరుగు వేగం, దేహ దారుఢ్యం, ప్రత్యర్థులను తప్పించుకునే నైపుణ్యం జట్టు సమన్వయాన్ని బట్టి క్రీడాకారులను జాగ్రత్తగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వెంకటరమణ మాట్లాడుతూ కోకో అనేది మన మట్టి ఆట. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి. జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో మన జిల్లా కీర్తిని పెంచాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తామని, ఎంపికైన వారికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని క్రీడా నిర్వాహకులు వెల్లడించారు. ఉపాధ్యాయులు.ఐజ మండలం పియిటీలూ హాజరయ్యారు

## ఉమ్మడి జిల్లా సైకిల్ రేస్‌లో ప్రతిభ చూపిన మనస్వి, గ్నాపికలను అభినందించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ సూర్య న్యూస్ :** కానిస్టేబుల్ కుమార్తెల అద్భుత ప్రతిభకు ఎస్పీ అభినందనలు పి.మనస్వి-ద్వితీయ బహుమతి, పి. గ్నాపిక -తృతీయ బహుమతి బుధవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా గోపాలపేట మండలంకు చెందిన కానిస్టేబుల్ కూతుళ్లు, సోదరీమణులు 14 సంవత్సరాల లోపు వయస్సు విభాగంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిల్ రేస్‌లో ద్వితీయ మరియు తృతీయ బహుమతులు సాధించిన పి. మనస్వి మరియు పి. గ్నాపిక లను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్. శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన వనపర్తి చిన్నారులు మనస్వి, గ్నాపిక లు చూపిన పట్టుదల, కృషి నిజంగా స్ఫూర్తిదాయకం.వారి ప్రతిభ వనపర్తి జిల్లాకు గర్వకారణం మాత్రమే కాదు, పిల్లలందరికీ ప్రేరణ కూడా.ఇద్దరూ పోలీసు కుటుంబానికి చెందిన కానిస్టేబుల్ కుమార్తెలు కావడం గర్వంగా ఉందని పోలీసు కుటుంబాల పిల్లలు విద్యా రంగం, క్రీడా రంగంలో ఇలాగే మెరుగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని క్రీడలు కేవలం పోటీలు కాదు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలు. మనస్వి, గ్నాపిక లు చూపిన క్రమశిక్షణ, పట్టుదల ప్రతీ తల్లిదండ్రికి స్ఫూర్తి. వీరి విజయాలు రేపటి భారతదేశానికి క్రీడా శక్తిని గుర్తు చేస్తున్నాయని ఇలాంటి ప్రతిభావంతుల భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అన్నారు. ఎస్పీ తల్లిదండ్రులు, కోచ్‌ల కృషిని ప్రశంసిస్తూ,వారి మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, విద్యార్థినిల తండ్రి నాగరాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
23 అక్టోబరు 2025

## మల్రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించాలి



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల పరిధిలోని మల్‌రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టిసి బస్సు నడిపించాలని (పి.డి.ఎస్‌యు) జిల్లా అధ్యక్షుడుఎస్.సాయికుమార్ అన్నారు. మండలంలోని మల్రెడ్డిపల్లి,లోకుర్తి గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిఎంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం రోజులుగా బస్సుబ ంద్ చేయడంతో దామరగిద్ద, నారాయణపేట కు చదువుకోడానికి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నది. రోజు కాలినడకన నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకటి రెండు క్లాసులు అయిపోయిన తర్వాత కాలేజీలకు స్కూళ్లకు చేరుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఈ విషయాన్ని డిఎంకు వివరించగా రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెట్ల వల్ల బస్సులు డ్యామేజ్ అవుతున్న పరిస్థితి ఉన్నది. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తే సమస్య పరిష్కారం అయితదని, యధావిధిగా బస్సులను నడిపిస్తామని డిఎం విద్యార్థి సంఘ నాయకులకు, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో (పి.డి.ఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్, నాయకులు నరేష్ కార్తీక్, శ్రీశాంత్, శిరీష, అనిత, అపర్ణ, నవిత తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి



**గోపాలపేట సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు బుధవారం మండల పరిధిలోని తాడిపత్రి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసుకొని పశువులు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంతేకాక పాడి సంపదను పెంచుకోవాలని సూచించారు ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ చర్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని పాడి సంపదను పెంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం ఈ సందర్భంగా 185 తెల్ల పశువులకు 345 నల్ల పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్ శ్రీనివాసులు పాడి రైతులు ఉన్నారు

## ఈద్గా, సమాధుల కంపౌండ్ వాల్ స్థలానికి డెవలప్ కొరకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేత



**అలంపూర్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ లో ఉన్న మైనారిటీ సోదరులు అందరు వడ్డేపల్లి రోడ్ కి ఉన్న ఈద్గా మరియు సమాధుల కంపౌండ్ వాల్ స్థలానికి డెవలప్ కొరకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇంచార్జి ఎస్ఏ సంపత్ కుమార్‌కి అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చారు. ఇటీ కార్యక్రమంలో ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ వడ్డేపల్లి దేవేంద్ర, జిల్ మహిళా అధ్యక్షురాలు నాగాశిరోమణి, ఆలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ నవాజ్ వడ్డేపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్రెసిడెంట్ చిన్ని బాబు, మైనారిటీ నాయకులు రఫీ, కాలింముల్లా, అబ్దుల్ రజాక్, నజీర్, చాంద్ బాషా, రోలర్ మౌల, మున్నా, భాష, ఇర్షాద్, మైనార్టీ మత పెద్దలు, మైనార్టీ నాయకులు, మైనార్టీ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలి

- కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
- 10 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి
- మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని చనిపోతే మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామాలలో గ్రామాలను వరసిద్యాన్ని శుభ్రం చేస్తూ ప్రాణాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న పట్టించుకునే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో లేదని వారి సమస్య పరిష్కారానికై సమస్యల పై సమరశీల పోరాటాలు ఏకైక మార్గమని మహాసభలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ భవనంలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మూడవ మహాసభలు జిల్లా అధ్యక్షులు భక్తుల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్ణాటక కేరళ చండీగఢ్ రాష్ట్రాలలో గ్రామపంచాయతీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ అమలు చేస్తున్నారని, పక్కనున్న ఆంధ్రప్రదేశ్లో 18 వేల జీతం గ్రామపంచాయతీ కార్మికులకు ఇస్తున్నారని, తెలంగాణలో ఉండే గ్రామపంచాయతీ కార్మికులు ఎందుకు ఇవ్వరని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో ఉన్న కార్మికుల వేతనాల కోసం ఈ రాష్ట్రంలో అమలుకై ప్రజా పోరాటాలే మార్గమని అన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఈరోజు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, చనిపోయిన ఉద్యోగులకు ఒక తీరు కార్మికులకు ఒక తీరు ఇవ్వడం ఏంటిదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మట్టి ఖర్చులకు ఈ ప్రభుత్వం 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గత 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను వచ్చే ప్రజాప్రతినిధులు సొంత పనులు చేయకపోతే ఇంటి పనులు చేయకపోతే వారిని తొలగించి వేరే వాళ్ళని పెట్టుకోవాలని నిబంధన ఎక్కడిదని ఐదేళ్ల పాలించే వారికే అన్ని హక్కులు ఉంటే జీవితాంతం శ్రమించి వారి శ్రమను ధారబోస్తున్న కార్మికునికి హక్కు ఉండదా అని ప్రశ్నించారు. వారి హక్కుల కోసం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవడొచ్చిన గ్రామపంచాయతీ కార్మికుని తీయకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకప్పుడు వేతనమే లేని కార్మికులను పోరాటాల ద్వారా 9500 వేతనాలు సాధించుకున్నామని ఇది సిఐటియు ఘనత అని కొనియాడారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఈ మహాసభలో తీసుకున్న నిర్ణయాలను కర్తవ్యాలను రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేసి సాధించుకుంటామని వారు అన్నారు. ఈ మహాసభలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భక్తుల వెంకటేశు మల్లేష్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, నాగరాజు, సైదులు, సిఐటి పట్టణ కార్యదర్శి బి. రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి, లింగస్వామి, వెంకటేశు, రాము, పరశురాములు మండల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో 24న ఇందిరా పార్కు మహాధర్నాను విజయవంతం చేద్దాం



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవిలు, డా.విశారదన్ మహరాజ్ నాయకత్వంలో వనపర్తి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ జిల్లా కన్వీనర్ చిలుక బాలరాజు సాగర్ అధ్యక్షతన నేడు ఆ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల భారత దేశంలో మెజార్టీలైన బీసీల అన్ని రంగాలలోనూ అణిచివేత గురవుతున్నారు ముఖ్యంగా రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారిజనాభానిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు.ముఖ్యంగా రాజకీయంగా చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు లేవు అందువలన చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే, తెలంగాణ రాష్ట్రంలో 130 కులాల బీసీ సమాహం 1993 నుండి కేంద్రంలో రిజర్వేషన్లు అమలు అవ్వగా రాష్ట్రంలో మాత్రం 1972 ఉంటే అమలు కావడం లక్షలాదిమంది అవకాశాలు కోల్పోయారు, మా వాటా, అధికారం మాకు కావాలని నినాదంతో మేలుకొని న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది, సామాజిక తెలంగాణ మా ధ్యేయంగా ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అని గుర్తు చేస్తూ ఆ యొక్క ధర్నాను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ యావత్ బిసి సమాజానికి స్పష్టమైన శత్రువుఎవరో మిత్రుడు ఎవరు తెలియజేసి వారు సంవత్సరాల కొద్దిగా కోల్పోతున్న భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం కోసం సమస్త రంగాల్లో సమాన హక్కులు రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ వ్యాపార రంగాల్లో బీసీ సమాజానికి 42% రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కల్పించాలని లేనియెడల బీసీ సమాజాన్ని చైతన్యం చేసి ఈ ప్రభుత్వాలపై యుద్ధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో కన్వీనర్ రామన్ గౌడ్, నాయకులు బంకల ఎల్లయ్య, డేవిడ్ రాజ్, దయానంద్ ముదిరాజ్, అశోక్, దస్తగిరి వాల్మీకి, మహమ్మద్ భాష, కావలి కురుమన్న, గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని రాక్ వుడ్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి:విజయ్ పుట్టపాగ



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లా కేంద్రంలో %జదీూజు% నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రాక్ వుడ్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (%ుూఔీ%) రాష్ట్ర నాయకులు విజయ్ పుట్టపాగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం %ుూఔీ, ఔఖీ×, ా×ణఔూ% జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖాధికారి అబ్దుల్ ఘనీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న రాక్ వుడ్ స్కూల్ ఈ %జదీూజు% నిబంధనలు పాటించకుండా, ఇష్టా రీతిగా వ్యవహరిస్తూ, అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని %ణజుూ% దృష్టికి తెచ్చారు. ఆ పాఠశాలకు ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న వారికి కనీస అర్హతలు లేవని, అలాంటి వారిని ప్రిన్సిపాల్ గా ఎలా కొనసాగిస్తారని, ఆ పాఠశాలలో చాలా మంది అర్హతలు లేనివారిని టీచర్లుగా కొనసాగిస్తూ %జదీూజు% ప్రమాణాలనే తుంగలో తొక్కారని అన్నారు. పాఠశాలలో టీచర్స్ కు చాలీ చాలని జీతాలిస్తూ వారితో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యంతో కలిసి ఫీజు నిర్ణయ కమిటీ వేయాలనే నిబంధనను గాలికి వదిలేసి, వారి ఇష్టానుసారంగా ఫీజులను నిర్ణయించి, తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు ఫీజులు కట్టడంలో కాస్త ఆలస్యమైతే పిల్లలను తరగతి గది బయట నిలబెట్టి అవమానిస్తున్నారని అన్నారు. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ, %జదీూజు% ప్రమాణాలను మాత్రం గాలికి వదిలేసారని, తక్షణమే %ణజుూ% ఆ పాఠశాలను తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన %ణజుూ% ఆ పాఠశాలను సందర్శించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో %ఔఖీ×% జిల్లా కార్యదర్శి %+%. మహేష్, %ాా×ణఔూ% జిల్లా అధ్యక్షురాలు %+%. సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## బిగ్ టీవీ న్యూస్ రిపోర్టర్ శంకర్ గౌడ్ సతీమణి మృతదేహానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట రూరల్‌సూర్య:** కొత్త కోట మండలం కానాపల్లి గ్రామంలో మహబూబ్నగర్ బిగ్ టీవీ న్యూస్ రిపోర్టర్ శంకర్ గౌడ్ సతీమణి కొద్ది రోజుల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్య రాత్రి శ్వాస విడిచారు. విషయం తెలిసిన కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిగ్ టీవీ న్యూస్ శంకర్ గౌడ్ కు సానుభూతి తెలిపి అంతక్రియల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లా నాయకులు పాపయ్య గారి కృష్ణ రెడ్డి, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** చేపలు, నీటి కోళ్లు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందిన ఘటన ఊట్కూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఊట్కూర్ ఎస్సై వి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రం పూణే జిల్లాకు చెందిన ముకేశ్ చౌహాన్ కోటారే (వయసు 30 సంవత్సరాలు) అనే వ్యక్తి ఊట్కూర్ గ్రామంలోని మారుతి బొగ్గుల బట్టీలో కూలీ పనులు చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నాడు. తేదీ 20 అక్టోబర్ 2025 ఉదయం చేపలు, నీటి కోళ్లు పట్టేందుకు ఊట్కూర్ దేవీనగర్ సమీపంలోని చెరువు కింద వాగు వద్దకు వెళ్లిన ముకేశ్ ఆ రోజు నుంచి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ, అతని ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం వాగులో ముకేశ్ మృతదేహం నీటిపై తేలుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుని తాత కాళురామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చేపలు మరియు నీటి కోళు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయి ఉంటాడని తెలిపారు. ఊట్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆంజనేయ స్వామి మండల దీక్షలు చేపట్టిన భక్తులు



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిలో భక్తులు బుధవారం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి మండల దీక్షలు చేపట్టారు, భక్త బృందం గురు స్వాములు ఉమామహేశ్వర క్షేత్రం వెళ్లి వ్యవస్థాపక అధ్యక్షుడు జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన సురేందర్ గౌడ్, గోపాల్ రెడ్డి, అశోక్, రమేష్ గురుస్వాములు మాల ధారణ చేశారు, రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో భక్తులు మండల దీక్ష మాల ధారణ చేపట్టనున్నట్లు వారు తెలిపారు, అనంతరం తెలకపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్నారు, గురువారం నుంచి మరో 50 మందికి పైగా మండల దీక్షలు చేపట్టినట్లు చెప్పారు. 40 రోజులపాటు దీక్షలు చేపట్టిన స్వాములు నియమ నిబంధనలతో ఉదయం, సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు, ఆంజనేయ స్వాములు భక్తిశ్రద్ధలతో మండల దీక్షలు చేస్తున్నట్టు తెలిపారు.

## నేటి నుంచి"ఉపాధి"గ్రామ సభలు

### - 2026-27ఆర్థికసంవత్సరానికి కార్యాచరణ సిద్ధం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద 2026-27ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన ఉపాధి పనులకు సంబంధించిన కార్యచరణను సిద్ధం చేసేందుకు నేటి నుంచి,ఈనెల 25వ,తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 42గ్రామపంచాయతీలలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో ఎలాంటి ఉపాధి పనులను చేపట్టాలని ఈ గ్రామ సభలలో గుర్తించడం జరుగుతుందని,నేడు గురువారం మండల పరిధిలోని 5 గ్రామపంచాయతీలో, 24వ తేదీన17 గ్రామపంచాయతీల్లో, 25వ, తేదీన 20గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తామని,గ్రామ సభలకు గ్రామస్తులందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**వెల్దండ. సూర్యన్యూస్.** పశువులకు గాలికుంటు నివారణ టీకాలు అవసరమని మండల పశు వైద్య అధికారి శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుప్పగండ్ల. బైరాపూర్ గ్రామాలలో. నీ రైతుల. పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో.పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి. నరసింహ. ఫణిందర్ రెడ్డి, శ్రీను. తిరుపతయ్య. గోపాలమిత్రలు బాలు. మొగులయ్య. సాయిబాబా. విజేందర్. రైతులు విష్ణు.భరత్. చెన్నయ్య గౌడ్. రవి. రవీందర్ రెడ్డి. నారయ్య .తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దు చెక్ పోస్ట్ మూసివేత



**కృష్ణ సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణ చెక్పోస్టును మూసివేయనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి మేఘాగాంధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రవాణా చెక్పోస్టులను మూసివేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అక్టోబర్ 22 సాయంత్రం 5గంటల నుండి చెక్పోస్టులు మూసివేసినట్లు తెలిపారు. చెక్పోస్టుల దగ్గర ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్, రికార్డులు అని జిల్లా కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.

## బాలికపై అత్యాచారం కేసు.. నిందితుడు రిమాండ్ కు తరలింపు



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని ఉజ్జెల్లి గ్రామానికి చెందిన రాగపోల పరమేశ్వర్ రెడ్డి (24) ప్రైవేటు ఉద్యోగం చేస్తు అదే గ్రామానికి చెందిన మైనార్ బాలికా ఉన్న సమయంలో బాలికా పై అత్యాచారం చేశాడు. ఆనంతరం ఆ వ్యక్తి పై పోక్సో,రేపు చట్టాల కిందా కేసు నమోదు చేసి బుధవారం జ్యూడిషియల్ రిమాండ్ తరలించి ఆనంతరం మహబూబ్నగర్ జైల్ కు తరలించినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు.

## పెబ్బేరులో 60 మంది అయ్యప్ప స్వామి మాల ధారణ

### - కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం



**పెబ్బేరు సూర్య న్యూస్ :** శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా కార్తీక్ మాస పర్వదినం పురస్కరించుకొని 60 మంది అయ్యప్ప స్వామి మాలాధారణ వేశారు దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూర్చారు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు బుధవారం కార్తీక మాసం అక్టోబర్ 22 నుంచి మకర జ్యోతి జనవరి 14 వతేది వరకు నిత్య అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు కూడా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పేట, మక్తల్‌లో పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలి : మంత్రికి బికేఎస్ వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** పత్తికొనుగోలు కేంద్రాలను నారాయణపేట మక్తల్‌లో సిసిఐ కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర మంత్రి శ్రీహరికి బైకెఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం నారాయణపేట మండలం లింగంపల్లికి వచ్చిన మంత్రి శ్రీహరిని కలిసి విన్నవించారు. మక్తల్ నుండి నారాయణపేటకు రావాలంటే 7%శీ%, 80 కిలోమీటర్లు రైతుకు దూరము ఉన్నది రైతుకు రవాణా సౌకర్యం ఇబ్బంది అవుతుంది మంత్రి జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యే పరిణికా రెడ్డి శ్రద్ధ తీసుకుని సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సహకరించాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఆరుబయట మద్యం సేవిస్తే కఠిన చర్యలు : ఎస్సై అశోక్ బాబు



**మాగనూర్ సూర్య న్యూస్:** ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఆరుబయట మద్యం (ఓపెన్ డ్రింకింగ్) సేవిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అశోక్ బాబు హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌పరిధిలో బుధవారం ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపట్టారు. తనిఖీల్లో 1 డ్రంకన్ డ్రైవ్ కేసు, 4 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్సై హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

### - నర్సరీ ఈతమొక్కలను వాహనం నుంచి దించుకుంటుండగా ప్రమాదం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** విద్యుదాఘాతంతో యువకుడి మృతి చెందిన సంఘటన యన్మన్ గండ్లలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన చాకలి జగదీష్(28)అనే యువకుడు తన సొంత బొలెరో వాహనంలో బుధవారం గ్రామములోని నర్సరీ నుండి దాదాపు 800ల ఈతముక్కలను ఇదే గ్రామానికి చెందిన నారాయణ గౌడ్ పొలంలో నాటడానికి తరలించడం జరిగింది.రైతు పొలం దగ్గర మొక్కలను దించుకుంటూ ఉండగా,పొలంలోని విద్యుత్ తీగలు కిందికి ఉండడం వలన ప్రమాదవశాత్తు జగదీష్ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు,కాగా జగదీష్ ను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.జగదీష్ కు భార్య ఇద్దరు చిన్న మగ సంతానం కలరు.

## కుక్కలు బాబోయ్...కుక్కలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేటలో గ్రామ సింహాలు యథేచ్ఛగా స్వైర్యవిహారం చేస్తున్నాయి.మండల కేంద్రంలో ఒకప్రాంతం అని కాకుండా ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా దర్శనమిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.మహిళలు,పిల్లలు బయటకు రావాలంటే కుక్కలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నవాబుపేటలోని అన్ని ప్రధాన రోడ్లలో మందలు మందలుగా కనిపిస్తున్నాయి.సాధారణంగా మనుషులను చూస్తే కుక్కలు దూరంగా పారిపోతాయి,కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మనుషులపైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి.దీంతో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రఇబ్బంది పడుతున్నారు.ఇటీవల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటు కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కుక్కల బెడదను తొలగించాలని గ్రామ ప్రజలు అంటున్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
23 అక్టోబరు 2025

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎస్సై ఎస్ఎం. నవీద్




**కృష్ణ సూర్య న్యూస్ :** పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్సై నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా బుధవారం కృష్ణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఏఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విధ్యార్ధిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదువుకోవాలి - ఎస్సై మహేందర్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని మహబూబ్ నగర్ రూరల్ ఎస్సై మహేందర్రెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రజా భద్రత – పోలీసు బాధ్యత కార్యక్రమలో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు నగరంలోని బాలాజీ నగర్లో విద్యార్థులకు సామాజిక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సురక్ష పోలీసు కళాబృందం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం( ఏ హెచ్ టి యు) సభ్యులు భాగస్వాములై, విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు.విలువలతో కూడిన జీవనవిధానాన్ని అలవరచుకోవాలి అంటూ సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు, మాటల ద్వారా తెలియజేశారు. మాయలింకులు, సందేశాల ద్వారా డబ్బులు మాయమాటలు చెప్పి కాజేస్తున్న ఘటనలపై హెచ్చరించారు. ఏదైనా సమస్య వచ్చిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ 1930 కు సంప్రదించవలసిందిగా సూచించారు. గంజాయి మరియు మత్తుపదార్థాల ప్రమాదాలపై వివరించారు. వాటి రవాణా, వినియోగం, అమ్మకాలపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సమాచారం కోసం: 8712659360 drugfreembnr.police@gmail.com సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల నివారణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, రోడ్డు భద్రత, వ్యసనాలపై అప్రమత్తత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏహెచ్‌టియు ఎస్ఐ సుజాత, జయరాణి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేత, రూరల్ స్టేషన్ ఏ ఎస్ ఐ వెంకటయ్య, పోలీసు కళాబృంద సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవల మండల కేంద్రానికి చెందిన జుంటీపల్లి కృష్ణయ్య మరణించడం జరిగింది. బుధవారం కృష్ణయ్య దశదినకర్మ సందర్భంగా జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహచారి,ఆ కుటుంబానికి 25కిలోల బియ్యం,రూ. 5వేలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.

# పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

- పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసులు.
- విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన.



**మరికల్ సూర్య న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజు మరికల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై లు పోలీసు సిబంది ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఇన్వైట్ చేసి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, %ఖీ×=% రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగులు వేలులో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ గురించి తదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహసశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాము పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : సిఐ శివ శంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సూర్యన్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయ మని నారాయణపేట సిఐ శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రజలకు పోలీ సుల సేవలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత గురించి పోలీస్ చట్టాల పైన అవగాహన కల్పించారు. బుధవారంపోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారా యణపేట పట్టణపోలీస్‌స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్ధేశించి సి శివ శంకర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరిం చుకుంటు పోలీస్ శాఖ ప్రజ లకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్,ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పని తీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపా ర్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తు పట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై పోలీసు ఆయుధాల పనితీరు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో చని పోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థు లకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగు తున్న పరిణామాలపై అవగ హన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉప యోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందు కోసం పోలీస్ స్టేషన్లో విద్యా ర్థులకు అవగహన కల్పించడం జరిగింది అని తెలిపారు. పైవిషయాలకు సంబంధించి అర్మోరర్లు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది, డయల్ 100 పోలీసులు, పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్ తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివ రించడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఆర్ ఎస్సై మద్దయ్య, ఎస్సై 2 గాయత్రి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోయిన పెద్దకొత్తపల్లి కానిస్టేబుల్ కోటి రూపాయల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

## - వేయి రూపాయల ఇన్సూరెన్స్ ఉన్నందుకుగాను తల్లి నిరంజన్మకు 20 లక్షల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్ సూర్యన్యూస్:** ఎస్పీ క్యాంప్ ఆఫీసులో ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మరణించినటువంటి పెద్దకొత్తపల్లి కి చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ మహేందర్ పిసి 2158 యొక్క కుటుంబానికి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత మరియు ఎస్బిఐ అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ ఉసేన్ భాష , పోలీసు శాలరీ ప్యాకేజీ లో అకౌంట్ ఉన్నందున కోటి రూపాయలు భార్య అంజలి కి ఇవ్వడం జరిగింది. అలాగే 1000 ఇన్సూరెన్స్ కింద తల్లి నిరంజనమ్మ కి 20 లక్షల చెక్కును ఎస్పీ సమక్షంలో అందచేయడం జరిగిందని రీజినల్ మేనేజర్ సునీత తెలిపారు.జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ ఈ ఇన్సూరెన్స్‌ను చేసుకొని ఉండాలని జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు,జనరల్ పబ్లిక్ కూడా ఈ యొక్క ఇన్సూరెన్స్‌ను చేసుకుంటే మనకు ఏమైనా జరగరాని జరిగితే మన ఫ్యామిలీ రోడ్డు బారిన పడకుండా ఉంటుందని జిల్లా ఎస్పీ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పి ఎన్ వెంకటేశ్వర్లు, ఏవో కృష్ణయ్య, ఆర్ఐ జగన్, సిసి బాలరాజు పోలీస్ ఫ్యామిలీ కోఆర్డినేటర్ కానిస్టేబుల్ గోలి శ్రీనివాస్ అలాగే బ్యాంకు సిబ్బందితోపాటు రోడ్డు ప్రమాదాలలో మరణించినటువంటి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో బుధవారం సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్, పలు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు. పత్తి క్వింటాలుకు 8,110 కనీస మద్దతు ధర అందించబడుతుందని పేర్కొన్నారు. రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు 'కిసాన్ యాప్' ను ప్రారంభించామని చెప్పారు. ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు కేంద్రానికి వెళ్లే సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.రైతులకు యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొంటూ, జిల్లా రైతుల కృషిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి, వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు అధికారులు పాల్గొన్నారు

# స్నేహితుని జ్ఞాపకార్థం కళాశాలలో త్రాగునీటి వసతి ఏర్పాటు




**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సందర్శించిన గద్వాల రవీంద్ర ఉన్నత పాఠశాల 198 8-89 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ వారి యొక్క మిత్రుడు కీర్తిశేషులు వీర శేఖర్ జ్ఞాపకార్థంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు విద్యార్థులకు పదివేల రూపా యల ఖర్చుతో తాగునీటి వసతిని కల్పించారు. అలాగే వారు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అందుకు కళాశాల అధ్యాపకులు వారిని సన్మానించి వారి యొక్క సేవలందించి నందుకు కళాశాల తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బషీర్ అహ్మద్,వెంకట్ రాములు, రంగా రెడ్డి, నూర్ సలాం ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ %ఽ% నాన్ టీచింగ్ సిబ్బం ది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో అవగాహన



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా నేతృత్వంలోని ఇంటర్న్‌లు మరియు ఆశాలతో కూడిన వైద్య బృందం ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్‌డిసిడబ్ల్యులో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. విద్యార్థులకు రక్త (హెచ్‌బి%) పరీక్షలు నిర్వహించగా వైద్యులు విశ్లేషించి యువ బాలికలకు సాధారణ హెచ్‌బి స్థాయిల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ బృందం "ఆరోగ్యకరమైన హెచ్‌బి స్థాయిలు, సాధారణ అయోడిన్ స్థాయిలు మరియు మొత్తం ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలి మరియు నిర్వహించాలి" అనే అంశంపై ఒక సెషన్ నిర్వహించింది. ఎంజెపి కళాశాల అందించిన డైట్ మెనూను వారు అభినందించారు మరియు అందించిన ఆహారాన్ని వృధా చేయకుండా విద్యార్థులు బాగా పోషకాహారం తీసుకోవాలని చెప్పారు .ప్రోబయోటిక్ తీసుకోవడం, నీరు తీసుకోవడం, పరిశుభ్రత, రోజువారీ స్నానం, బట్టలు ఎండలో ఆరబెట్టడం, జుట్టు శుభ్రపరచడం, గోర్లు కత్తిరించడం, సమతుల్య ఆహారం మొదలైన వాటిపై వారు నొక్కి చెప్పారు.ఈ సందర్భాంగా ప్రిన్సిపాల్ హుస్సేనప్ప మెడికల్ ఆఫీసర్ మరియు వారి బృందానికి అభినందనలు తెలియజేసారు

## ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గట్టు మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో శ్రీనివాసులు నూతన ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరై,పూజ కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు ని వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాము నాయుడు, మోనేష్,రాయపురం వీరేష్,ఎల్లందొడ్డి రాజు,తిమ్మప్ప గౌడ్, శ్రీరాములు, లక్ష్మీరెడ్డి, రోల్లి కృష్ణ,కంగారు తిమ్మప్ప,రజినీబాబు,లోకేష్,నరసింహులు,చాకలి శ్రీనివాసులు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు



**దామరగిద్ద సూర్య న్యూస్:** ప్రజలకు పోలీసుల సేవలు, పెండ్లి పోలీసింగ్ ప్రాముఖ్యత,పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజు దామరగిద్ద మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై పి.రాజు పోలీసు సిబంది ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఇన్వైట్ చేసి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగులు వేలలో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ గురించి తదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ఎస్ ఐ రాజు, పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ



**ధన్వాడ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుల సేవలు , పెండ్లి పోలీసింగ్ ప్రాముఖ్యత. పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసులు. విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన. పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజు ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఎస్సై మరియు పోలీసు సిబంది ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఇన్వైట్ చేసి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగులు వేలులో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ గురించి తదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, కళాశాల ఉపాధ్యాయులు సాంబ శివుడు, శివయ్య, అర్ శివకుమార్, పి శివయ్య, నర్సయ్య, పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల త్యాగం వెలకట్టలేనివి : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

## - జిల్లా పోలీస్ మరియు10వ బెటాలియన్ పోలీస్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీ



**గద్వాల సూర్య న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ( అక్టోబర్ 21) ను పురస్కరించుకొని ఫ్లాగ్ డే ఈవెంట్స్‌లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ మరియు బీచుపల్లి 10వ బెటాలియన్ పోలీస్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద, జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో భాగంగా జిల్లా ఎస్పీ కూడా స్వయంగా బైక్ నడిపి ఉత్సాహపరిచారు. పోలీస్ అమరవీరుల త్యాగం వెళకట్టలేనివని, పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజలతో మరింత మమేకం అవుతూ, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రం లోని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి మొదలైన ర్యాలీ కలెక్టరేట్, ఫ్లైఓవర్, రాజీవ్ మార్గ్, వైఎస్సార్ చౌక్, కొత్త బస్ స్టాండ్, కృష్ణవేణి చౌక్, అంబేద్కర్ చౌక్, ఫ్లైఓవర్ మీదుగా తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించారు. 180 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్, బీచుపల్లి 10 వ బేటాలియన్ కమా%శీ%డెంట్ శ్రీ ఎస్. జె. జయరాజు, డి. ఎస్పీ మొగిలయ్య, సాయుధ దళ. డి.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రవి, అలంపూర్, గద్వాల్, సి లు రవి బాబు, శ్రీనివాస్, ఆర్.ఐ. లు వెంకటేష్, హరీఫ్, బెటాలియన్ ఆర్.ఐ. లు ధర్మారావు, నర్సింహా రాజు, శ్రీనివాస్, రాజేషమ్, జిల్లా పోలీస్ సిబ్బంది మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కె.జి.బి.విని తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్ (దేవరకద్ర) సూర్యప్రతినిధి:** దేవరకద్ర మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్. ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు. .10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు మెనూ,ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా, నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టు వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ సూర్య న్యూస్:** బుధవారం రోజు జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి, అక్కడ నిర్మాణంలో ఉన్న జూరాల ప్రాజెక్టు పోలీసు అవుట్ పోస్ట్ పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., సందర్శించి పరిశీలించారు.ప్రజల భద్రత, సిబ్బంది సౌకర్యం ౨ రెండు లక్ష్యాలపై సమగ్ర దృష్టి, నిర్మాణం పనులు నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలని ఆదేశించిన ఎస్పీ .ఈసందర్భంగా ఎస్పీమాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో ప్రజల భద్రత మా ప్రధాన ధ్యేయం.ఈ అవుట్‌పోస్ట్ ప్రజలకు భరోసా చిహ్నం, పోలీసులకు సేవా కేంద్రం కావాలని నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదు.భవనం బలంగా, ఆధునిక సదుపాయాలతో, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కాంట్రాక్టర్‌కి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు.భవిష్యత్తులో ఈ అవుట్‌పోస్ట్ ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎస్పీ పరిశీలన కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శీతాకాల శిబిరం



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ –1 ఆధ్వర్యంలో మల్లెబోయినపల్లె గ్రామం నందు ప్రత్యేక 7 రోజుల శీతాకాల శిబిరంను ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా రెండవ రోజు వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరుచుట , సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కార్యక్రమంను చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీపీ వెంకటన్న , పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్ ,గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీలక్ష్మి , ఎన్ఎస్ఎస్ నెంబర్ సోనీ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం

**- శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**
**- మయూర వాహనంపై స్వామి వార్ల ఊరేగింపు**





**చిన్నచింతకుంట సూర్య న్యూస్** తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవముగా భక్తులు కొలిచే పాలమూరు జిల్లా చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి తెల్లవారుజామున శ్రీ కురుమూర్తి స్వామి వారి ప్రధాన ఆలయమును సిబ్బంది శుద్ధి చేశారు సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించారు ఉదయం 8 గంటలకు ధ్వజరోహణ దేవతహనం బెర్రీ పూజ అష్టోతర కార్యక్రమం నిర్వహించారు అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణాలతో కురుమూర్తి స్వామి పద్మావతి అలివేలు మంగమ్మ అమ్మవార్ల కళ్యాణ్ ఉత్సవము కన్నుల పండువగా జరిగింది చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ వేడుకలను తిలకించేందుకు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు మయూర వాహనంపై స్వామివార్ల ఊరేగింపు బ్రహ్మోత్సవాలలో సేవా కార్యక్రమాలు భాగంగా మొదటి రోజు బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేతుడైన కురుమూర్తి స్వామి వార్లను మయూర వాహనంపై ఊరేగించారు అందంగా అలంకరించి ముస్తాబు చేసిన ఉత్సవ మూర్తులను పల్లకి సేవలో ఆసీనులను చేసి ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపు ప్రారంభించారు స్వామివారిని హంస వాహనంపై ప్రధాన ఆలయం నుంచి ఉద్దాల మండపం వరకు ఊరేగించారు గోవింద నామస్మరణంతో కురుమూర్తి కొండలు ఆలయ ప్రాంగణమంతట మార్మోగాయి

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మత్స్యకారుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయ ణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట పరిధిలోని కొండారెడ్డి పల్లి చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని లక్ష 83 వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాకు మత్స్య శాఖ మంత్రి ఉండటం గర్వకారణమని అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో కంటే ఈసారి 123కోట్లతో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించగా 82 ఎంఎం సైజు చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. 60 పెద్ద ట్యాంకులు 80 లక్షల చేప పిల్లలు వేయబోతున్నట్లు తెలిపారు. గతంలో చేప పిల్లలు దూరం ప్రాంతాల నుండి వచ్చేవి ప్రస్తుతం మన వనపర్తి జిల్లా నుండి వచ్చాయని తెలిపారు. నారాయణపేట జిల్లా దశ దిశ మారబోతున్నదని రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ధన్వాడకి రోడ్ శాంక్షన్ అయినది అని తెలిపారు. ముదిరాజ్ భవన్ కొరకు కృషి చేస్తానని ముదిరాజులను బిసి డి నుండి బీసీఏ వరకు మార్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని పోతా అని తెలిపారు. 69 జీవో ద్వారా రెండు పెద్ద రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టులు త్వరలో పూర్తి పిచేస్తామని అన్నారు. సొసైటీల సభ్యులు ఇన్సూరెన్స్ చేయించుకునేలా కృషి చేయాలని తెలిపారు.కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ వస్తున్నందున ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్,ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, డైరెకర్లు, మత్స శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్ అహ్మద్, ఫిషరీస్ జిల్లా అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం నాయకులు అధ్యక్షు డు మిర్చి వెంకటయ్య,కాకర్ల భీమయ్య, పళ్ళ వెంకట్ రాములు, లక్ష్మీకాంత్, సంజీవ్ ప్రకాశ్, శ్రీకాంత్ సిరి, కాంగ్రెస్ నాయకులు సలీం, సాయిబాబా, మహమ్మద్ ఖురేషి రహమత్ తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 15 వరకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలి

**- వైద్యశాఖ సిబ్బంది సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ**

**వనపర్తి సూర్యన్యూస్ :** జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభా కార్డుల జనరేషన్ ప్రక్రియను ఇంకా వేగవంతం చేసి పురోగతి సాధించాల న్నారు. జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ పరీక్షలను కూడా కొనసాగించాలని సూచించారు. ఏఎన్ఎంలతో ఎన్సిడి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కూడా జిల్లాలో ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసీహెచ్‌లో ప్రెజర్ ఆక్సిజన్, ఇంక్యుబేటర్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, రామచంద్రరావు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757